## మేధో అభివృద్ధి లోపం తో పాటు కనిపించే ఇతర పరిస్థితులు

మేధో అభివృద్ధి లోపం తో పాటు కనిపించే పలు ఇతర పరిస్థితులలో :

- **మూర్ఛలు**
- **జ్వరంతో కూడిన మూర్ఛలు**
- **దృష్టి లోపాలు**
- **వినికిడి లోపం**
- **నిద్ర భంగం**
- **సెరిబ్రల్ పాల్సీ (CP)**
- **ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ (ASD)**
- **అధిక చురుకుదనం, ఏకాగ్రతా లోపం (ADHD)**

## మేధో అభివృద్ధి లోపాన్ని ఎలా నివారించాలి?

మేధో అభివృద్ధి లోపాన్ని ఎప్పుడూ పూర్తిగా నివారించడం సాధ్యం కాదు. ఎందుకంటే కారణాలు కొన్నిసార్లు అంతర్భాగంగా ఉంటాయి. అయితే గర్భధారణ సమయంలో ఆరోగ్యకరమైన ఆహారం మరియు జీవనశైలిని పాటించడం ద్వారా, శిశువులో సమస్యలు తక్కువగా వచ్చే అవకాశాన్ని తగ్గించవచ్చు. అందుకే **గర్భధారణ సమయంలో సంరక్షణ మరియు బాల్యదశలో ఆరోగ్య సంరక్షణ** రెండు అత్యంత ముఖ్యమైన అంశాలు.

## సహాయం మరియు మద్దతు కోరండి

**మీ బిడ్డకు ఉత్తమమైనదే చేయండి**

- మీ బిడ్డకు ఎలా సహాయం చేయాలో తెలుసుకోండి, ఆలోచించండి, ప్రణాళిక వేసుకోండి
- మొత్తం కుటుంబాన్ని ఇందులో భాగస్వామ్యం చేయండి
- పిల్లవాడిని సరదా కార్యక్రమాల్లో భాగం చేయండి
- మీ బిడ్డతో ఎక్కువగా మాట్లాడండి, మమేకం అవ్వండి

**గమనించండి**

- ఈ ప్రక్రియలో మీ ఆరోగ్యం గురించి కూడా జాగ్రత్త పడండి
- మీ ఇతర పిల్లలను నిర్లక్ష్యం చేయవద్దు
- మీ ఆరోగ్యం కోసం క్రమం తప్పకుండా వ్యాయామం, విశ్రాంతి చేయండి
- జీవిత భాగస్వామి మరియు కుటుంబ సభ్యులతో సమయం గడపడం మర్చిపోవద్దు

**మీ సమాజానికి సహాయం చేయండి**

- మీకు దగ్గరలో ఉన్న సహాయక బృందాలలో చేరండి
- మీ అనుభవాన్ని ఇతర తల్లిదండ్రులతో పంచుకోండి
- మీ సమాజానికి అవగాహన కల్పించండి, మేధో అభివృద్ధి లోపం గురించి ఉన్న అపోహలను తొలగించండి

## ID చికిత్స ద్వారా నయమవుతుందా?



మేధో అభివృద్ధి లోపానికి చికిత్స లేదు. అయితే సరైన సహాయం, మానసిక, విద్యా మరియు సామాజిక మద్దతు అందిస్తే, మేధో అభివృద్ధి లోపం ఉన్న వ్యక్తులు ముఖ్యమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోగలరు, స్వతంత్రతను పెంచుకోగలరు మరియు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోగలరు. ప్రతి పిల్లవాడికి నేర్చుకునే, అభివృద్ధి చెందే సామర్థ్యం ఉంటుంది, సరైన సహాయక వ్యవస్థలు ఉంటే అది సాధ్యమవుతుంది.

**మార్చి నెలను అభివృద్ధి సంబంధిత లోపాల అవగాహన నెలగా జరుపుకుంటారు.**

- ప్రారంభ దశలోనే జోక్యం, కుటుంబ సభ్యులు మరియు ఉపాధ్యాయుల సహకారంతో మేధో అభివృద్ధి లోపం ఉన్న వ్యక్తులు విజయవంతమైన జీవితం గడుపుతున్నారు.
- ఒక నిర్ధారణ ఆ వ్యక్తి ఆనందం మరియు ఆరోగ్యానికి అడ్డంకిగా మారనివ్వకండి.



**QUACK WATCH**

గమనించండి,
మేధో అభివృద్ధి లోపానికి "చికిత్స" ఉందని చెబుతూ కుటుంబాలను మోసం చేయడానికి కొందరు ప్రయత్నించవచ్చు. అలాంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ID చికిత్స చేయవలసినది కాదు సరైన ప్రోత్సాహం మరియు సహాయంతో జీవన నాణ్యత మెరుగుపరచవలసిన పరిస్థితి.

మీ బిడ్డ ఆరోగ్యం మరియు శ్రేయస్సు ప్రధానమైనది. ఎల్లప్పుడూ సమాచారం పొందుతూ ఉండండి, రుజువులతో కూడిన సహాయాన్ని పొందండి, పరిశోధన ఆధారంగా మార్గదర్శనం చేసే నిపుణులను నమ్మండి.

ఇది తెలుసుకొని ధైర్యంగా ఉన్న తల్లిదండ్రులు తమ పిల్లలకు సమర్థవంతమైన సంరక్షణను అందించగలరు.


Call us at
+91 84484 48996

www.nayi-disha.org

Feel free to write to us with your suggestions or queries, at
contactus@nayi-disha.org

@nayidisharesourcecentre


Nayi Disha
Where Hope Meets Courage


# మేధో సంబంధిత అభివృద్ధి లోపం (ID )

సమగ్ర సమాచారం పత్రం

## మేధో సంబంధిత అభివృద్ధి లోపం (ID ) అంటే ఏమిటి?

మేధో అభివృద్ధి లోపం (ID) చిన్ననాటి నుండి ప్రారంభమయ్యే ఒక నాడీ-అభివృద్ధి సంబంధిత పరిస్థితి. ఇది సాధారణంగా 5 నుండి 18 సంవత్సరాల వయసు మధ్య గుర్తించబడుతుంది. ఇది నేర్చుకునే సామర్థ్యాలను, సమస్యలను పరిష్కరించడం, సామాజిక సంబంధాలు, రోజువారీ జీవన నైపుణ్యాలను ప్రభావితం చేస్తుంది. దీని నిర్ధారణ సమగ్ర వైద్య పరీక్షల ఆధారంగా జరుగుతుంది, ఇందులో మేధస్సు మరియు ఆచరణాత్మక నైపుణ్యాలను అంచనా వేసే ప్రమాణిత పరీక్షలు ఉంటాయి.

మేధో అభివృద్ధి లోపం స్థాయిలు:ఈ స్థాయిలు మేధో సామర్థ్యాలు మరియు రోజువారీ జీవన కార్యకలాపాలకు అవసరమైన సహాయంపై ఆధారపడి ఉంటాయి.






## మేధో అభివృద్ధి లోపం వల్ల ప్రభావితమయ్యే రంగాలు



**మేధో సామర్థ్యం:** ఆలోచించడం, సమస్యలు పరిష్కరించడం, నిర్ణయాలు తీసుకోవడం మరియు కొత్త భావనలను నేర్చుకోవడంలో ఇబ్బందులు. పరిసరాలపై అవగాహన పరిమితంగా ఉండవచ్చు.



**అనుకూల నైపుణ్యాలు:** దైనందిన కార్యకలాపాలు నిర్వహించడంలో ఇబ్బందులు ఉదాహరణకు: స్వీయ సంరక్షణ, డబ్బు నిర్వహణ, స్వతంత్ర జీవన కార్యకలాపాలు.



**మోటార్ నైపుణ్యాలు:** సూక్ష్మ కదలికలలో ఆలస్యం – ఉదా: పెన్సిల్ పట్టడం, చెంచా వాడటం, బట్టలు వేసుకోవడం, బాటిల్ ఓపెన్ చేయడం.



**కమ్యూనికేషన్:** సూచనలు అర్థం చేసుకోవడం, అనుసరించడం, తన ఆలోచనలను వ్యక్తపరచడం, సరదా జోకులు లేదా పరోక్ష భాష అర్థం చేసుకోవడంలో ఇబ్బందులు.



**సామాజిక, భావోద్వేగ మరియు ప్రవర్తనా నైపుణ్యాలు:** సహచరులు, పెద్దలతో మమేకం కావడంలో ఇబ్బందులు, సామాజిక పరిస్థితులకు అలవాటు పడడంలో ఇబ్బందులు, తగిన విధంగా స్పందించడంలో సమస్యలు.

## మేధో అభివృద్ధి లోపానికి కారణాలు

మేధో అభివృద్ధి లోపానికి ఖచ్చితమైన ఒకే కారణాన్ని గుర్తించడం ఎప్పుడూ సాధ్యం కాదు. ఎందుకంటే పలు అంశాలు దీనికి కారణమవుతాయి. ఈ పరిస్థితిని ప్రభావితం చేసే అంశాలు శిశువు పుట్టకముందు, పుట్టే సమయంలో, పుట్టిన తర్వాత చోటుచేసుకోవచ్చు.

ఇందులో ఉండే అంశాలలో:

- **ముందస్తు జననం**
- **జన్యు లేదా వారసత్వ సంబంధిత పరిస్థితులు – ఉదా: డౌన్ సిండ్రోమ్**
- **జీవక్రియ సంబంధిత సమస్యలు – ఉదా: ఫెనైల్‌కెటోనూరియా (PKU)**
- **మెదడుకు గాయం – ఉదా: షేకెన్ బేబీ సిండ్రోమ్**
- **తీవ్రమైన మానసిక గాయాలు – ఉదా: పోస్ట్-ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్ (PTSD)**
- **కొన్ని విషపూరిత పదార్థాల ప్రభావం – ఉదా: గర్భధారణ సమయంలో మద్యం సేవించడం, సీసం విషం**
- **కొన్ని తీవ్రమైన ఇన్ఫెక్షన్లు**
- **ఆహారం లేదా వాతావరణ లోపం**

## మేధో అభివృద్ధి లోపం యొక్క ప్రారంభ సంకేతాలు



ప్రతి పిల్లవాడు భిన్నంగా ఉంటాడు మరియు అభివృద్ధి ఆలస్యానికి వేర్వేరు సూచనలు చూపుతాడు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని బాగా తెలుసుకుంటారు కనుక పిల్లల అభివృద్ధిలో ఆలస్యం మొదట గుర్తించేవారు సాధారణంగా తల్లిదండ్రులే అవుతారు.

**మేధో అభివృద్ధి లోపంలో కొన్ని ప్రారంభ సూచనలు:**
**మోటార్ ఆలస్యాలు** : నడక, చెంచా పట్టడం లేదా వస్తువులు గట్టిగా పట్టుకోవడం వంటి కదలికల్లో ఇబ్బందులు.
**మాట్లాడటం మరియు అర్థం చేసుకోవడంలో ఆలస్యాలు:** భాషా అభివృద్ధి లోపం, సూచనలు అర్థం చేసుకోవడంలో లేదా వాక్యాలు నిర్మించడంలో కష్టాలు.
**అభివృద్ధి మైలురాళ్లు అందుకోకపోవడం:** పళ్ళు తోముకోవడం, బట్టలు వేసుకోవడం లేదా విప్పుకోవడం వంటి పనులను స్వయంగా చేయడంలో ఇబ్బందులు.


వివరమైన అభివృద్ధి మైలురాళ్ల గురించి తెలుసుకోవాలంటే ఆరోగ్య నిపుణులను సంప్రదించండి.

కొన్ని సందర్భాల్లో, మేధో అభివృద్ధి లోపం నిర్ధారణ పొందిన పిల్లవాడు చిన్ననాటి నుండి పెద్దవాడయ్యే వరకు దాని ప్రభావాన్ని అనుభవించవచ్చు.

## మేధో అభివృద్ధి లోపం ఎలా నిర్ధారించబడుతుంది?

పిల్లవాడి అభివృద్ధిని బాగా అంచనా వేయగలవారు ముందుగా తల్లిదండ్రులే. ప్రాథమిక అభివృద్ధి ఆలస్యాలు, మోటార్ నైపుణ్యాలు, మేధో సామర్థ్యం, మాట్లాడే నైపుణ్యం మరియు భాష, సామాజిక మరియు భావోద్వేగ నైపుణ్యాలు సాధారణంగా చిన్న వయసు నుండే కుటుంబ సభ్యులు గమనిస్తారు.

తర్వాత పిల్లవాడిని **పిడియాట్రిషన్** వద్దకు తీసుకువెళ్తారు. వైద్యుడు ప్రత్యేక నిపుణుల వద్దకు వెళ్ళమని సూచిస్తారు. తద్వారా పూర్తిస్థాయి నిర్ధారణ జరుగుతుంది.
నిర్ధారణ ప్రక్రియలో పిల్లవాడిని పలు రకాల అంచనాలు చేయడం జరుగుతుంది.



- **చూపు మరియు వినికిడి పరీక్షలు**
- **స్పీచ్ అండ్ లాంగ్వేజ్ అస్సెస్స్ మెంట్**
- **ఐక్యూ పరీక్ష**
- **ప్రవర్తనా (బిహేవియర్) పరీక్షలు**
- **దైనందిక కార్యకలాపాల అంచనా (ADL )**
- **రక్త పరీక్షలు**
- **జన్యు మరియు క్రోమోజోమ్ పరీక్షలు**
- **ఎంఆర్ఐ**
- **నాడీ సంబంధిత పరీక్షలు**

## ఎవరిని సంప్రదించాలి?

సాధారణంగా, పిల్లవాడిలో ప్రాథమిక అభివృద్ధి ఆలస్యాలు కుటుంబ సభ్యులు గమనించిన తర్వాత, ముందుగా డెవలప్మెంటల్ పెడియాట్రిషన్ వద్దకు తీసుకువెళ్తారు. తర్వాత పెడియాట్రిషన్ అవసరాన్ని బట్టి పిల్లవాడిని ఈ క్రింది నిపుణుల దగ్గరికి రిఫర్ చేయవచ్చు:

- **శ్రవణ నిపుణుడు (Audiologist)**
- **ఆక్యుపేషనల్ థెరపిస్ట్**
- **ఫిజియోథెరపిస్ట్**
- **క్లినికల్ సైకాలజిస్ట్**
- **సామాజిక కార్యకర్త**
- **ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుడు**
- **స్పీచ్ పాథాలజిస్ట్**



## మేధో అభివృద్ధి లోపం ఉన్న పిల్లలకు అవసరమైన థెరపీలు లేదా సేవలు

ప్రతి పిల్లవాడికి అవసరాలు వేర్వేరుగా ఉంటాయి. పిల్లవాడి అభివృద్ధి ఆలస్యాలు మరియు అవసరాలను బట్టి సహాయ మార్గాలు మారతాయి. ఇక్కడ కొన్ని సాధారణమైన సహాయ పద్ధతులు ఉన్నాయి:

- ఫిజియో థెరపీ: పిల్లవాడి పెద్ద కదలికల నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి అవసరం – ఉదా: పాకడం, నడక, పరుగులు, ఎగరడం మొదలైనవి. స్ట్రెచింగ్ వ్యాయామాలు, గైడెడ్ ప్లే వంటి సెషన్లు పిల్లవాడికి ప్రాథమిక శారీరక కదలికల్లో సహాయపడతాయి.
- ఆక్యుపేషనల్ థెరపీ:సూక్ష్మ కదలికల నైపుణ్యాలు, సెన్సరీ ప్రాసెసింగ్ సమస్యలు మరియు స్వీయ సంరక్షణ నైపుణ్యాలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.
- స్పీచ్ మరియు లాంగ్వేజ్ థెరపీ: పిల్లవాడు భాషను అర్థం చేసుకోవడంలో, మాటల శబ్దాలను సరిగ్గా ఉత్పత్తి చేయడంలో సహాయం చేస్తుంది, తద్వారా సమర్థవంతమైన కమ్యూనికేషన్ సాధ్యమవుతుంది.
- బాల్యదశలో ప్రత్యేక విద్య: ప్రారంభ దశలో సామాజిక ఆటలు, బిల్డింగ్ బ్లాక్స్ వంటి గేమ్స్ ఆడటం వంటి అభివృద్ధి నైపుణ్యాలను పెంపొందించడంలో సహాయపడుతుంది.
- బిహేవియర్ థెరపీ: అందరికీ అవసరం ఉండకపోవచ్చు, కానీ పిల్లవాడు సామాజికంగా తగిన ప్రవర్తనను అర్థం చేసుకోవడంలో ఇబ్బంది పడితే లేదా ఆవేశ ప్రవర్తన చూపితే ఉపయోగపడుతుంది.

వైద్య పరీక్షలు : వైద్య సంబంధిత లేదా దంత సమస్యలను గుర్తించడం చికిత్స చేయడం కోసం అవసరం.

కొన్ని సందర్భాల్లో, మేధో అభివృద్ధి లోపం నిర్ధారణ పొందిన పిల్లవాడు చిన్ననాటి నుండి పెద్దవాడయ్యే వరకు దాని ప్రభావాలను అనుభవించవచ్చు.

